RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:66 TUESDAY,AUGUST 4,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :66 మంగళవారం, ఆగష్టు 4, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి



తెలంగాణ పత్రిక : నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ మిగతా2లో

## మందుల పంటల ముప్పు ప్రకృతి వ్యవసాయమే దిక్కు అంటున్న విశ్లేషకులు..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మనం రోజువారీగా తినే ఆహారం అమృతం లాగా ఉండాలి కానీ ఈ రోజుల్లో అది విషంగా మారిపోతోంది. ఒకప్పుడు పొలాల్లో పక్షుల కిలకిలారావాలు వినపడేవి అలాగే పశువులు హాయిగా మేత మేసేవి. మరి ఈ రోజు పరిస్థితి ఏమిటి. పంట దిగుబడి పెంచడం కోసం విపరీతంగా రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడుతున్నాం. ఈ రసాయనాల ఘాటుకి గాలి నీరు నేల అన్నీ కలుషితమైపోతున్నాయి. మిగతా12లో

## విదేశీ ఉద్యోగ కలలకు తెలంగాణ సర్కార్ అండ..



2 త్వరలో 'సీఎం విదేశీ ఉద్యోగ పథకం

## పాఠశాల విద్యార్థులకు సరికొత్త కానుక



**ఉచిత టిఫిన్ తర్వాత ఇప్పుడు వారానికి ఒక్క రోజు చికెన్ బిర్యానీ..!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తమిళనాడు ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకంలో ఒక సరికొత్త మరియు వినూత్నమైన ఆలోచనను అమలు చేయడానికి రంగాన్ని సిద్ధం చేస్తోంది. మిగతా2లో



## "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?"

**సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు**

●నిరుద్యోగుల అంశంలోకాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు ●యూత్ డిక్లరేషన్ హామీలు అమలు కావడం లేదని ఆరోపణ ●పోలీసు నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత ●రేవంత్ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం ●రాహుల్ గాంధీ స్పందించాలని డిమాండ్ ●రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై ప్రశ్నలు

తెలంగాణ పత్రిక: తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యో గాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడు తూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ మిగతా2లో



## ప్లాస్టిక్ కరెన్సీ వచ్చాక పేపర్ నోట్లు బ్యాన్..!

**కేంద్రం నుంచి బిగ్ అనౌన్స్‌మెంట్..**

**అసలు క్లారిటీ వచ్చేసింది..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై కేంద్రం నుంచి మరో అప్డేట్ వచ్చింది. ఆర్బీఐ త్వరలో ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. అయితే ఇవి అందుబాటులోకి వచ్చాక పేపర్ కరెన్సీ ఏమవుతుందనే ప్రశ్నలు చాలామందిలో వస్తున్నాయి. వీటిని రద్దు చేస్తారా అనే వార్తలు వస్తున్నాయి ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను త్వరలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మిగతా2లో



## పద్మశాలి నేతన్నల వైభవ శతకం

**నేతన్న చేయి పడితే దారానికి ప్రాణం వస్తుంది!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పద్మశాలి వేలు కదిలితే వస్త్రానికి రూపం వస్తుంది. తరతరాల సంస్కృతికి రూపునిస్తూ, నాగరిక ప్రపంచానికి దుస్తులు నేర్పి, దారాల నడుమ తపస్సు చేసే చేనేత బ్రహ్మలు మన పద్మశాలీలు. మగ్గం చప్పుడులో సంగీతాన్ని వినే సృజనాత్మక మూర్తులు, దారాల అల్లికలో కలలను నేసే కళాకారులు మన నేతన్నలు. శ్రమనే నమ్ముకుని, చెమటనే రంగుగా మార్చి, మిగతా2లో

## ఆరు నెలల యుద్ధానికి ముగింపు

**ఇరాన్‌పై భారీ సైనిక దాడిని విరమించుకున్న ట్రంప్**

**నేటి నుంచి కొత్తగా చర్చలు ప్రారంభమవుతాయని ప్రకటన**

**హర్మూజ్ జలసంధి, అణు నిరాయుధీకరణపై ప్రధానంగా చర్చలు**

**ట్రంప్ ప్రకటనతో పడిపోయిన అంతర్జాతీయ చమురు ధరలు**



తెలంగాణ పత్రిక: ఆరు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకు ంది. ఇరాన్‌పై జరప తలపెట్టిన భారీ సైనిక దాడిని విరమి ంచుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రక టించారు. దీనికి మిగతా2లో

## ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం



తెలంగాణ పత్రిక:లాల్‌దర్వాజా PKOC–2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు మిగతా2లో

**ఫీజు బకాయిలు చెల్లించకపోతే మిలిటెంట్ పోరాటం**



2

హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి బీసీ విద్యార్థి సంఘం పిలుపు



**ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం**

వివరాలు 2లో..

# ఆరు నెలల యుద్ధానికి ముగింపు

ఆరు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌పై జరప తలపెట్టిన భారీ సైనిక దాడిని విరమించుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనికి బదులుగా సోమవారం (ఆగస్టు 3) నుంచి ఇరాన్‌తో కొత్తగా చర్చలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఈ చర్చల్లో ప్రధానంగా హర్మూజ్ జలసంధి వివాదం, ఇరాన్ అణు నిరాయుధీకరణ అంశాలపై దృష్టి సారిస్తామని ఆదివారం ట్రంప్ విలేకరులకు చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే లక్ష్యంతో ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ట్రంప్ తాజా ప్రకటనతో సోమవారం ఆసియా మార్కెట్లు ప్రారంభమైన వెంటనే చమురు ధరలు తగ్గాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ ధర 4.7 శాతం తగ్గి 80.72 డాలర్లకు పడిపోయింది. గత నెలలో దాడులు తిరిగి ప్రారంభమవడంతో యుద్ధం మళ్లీ తీవ్రమవుతుందనే ఆందోళనలు పెరిగాయి. ఇరాన్‌పై 'చాలా కఠినంగా' దాడి చేస్తామని, ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అయితే, శనివారం ఆయన వెనక్కి తగ్గి, ఒప్పందానికి కావాల్సిన 'పరిమితులు' ఉన్నాయని పేర్కొన్నారు. సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి మిత్రదేశాలతో పాటు, ఇరాన్ కూడా దాడిని నిలిపివేయాలని తనను కోరిందని ట్రంప్ చెప్పారు. అయితే, ట్రంప్‌ను తాము అలాంటిదేమీ కోరలేదని ఇరాన్ మీడియా ఖండించింది. ఇదిలా ఉండగా, జూన్‌లో కుదిరిన అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నారని ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రతా కమిషన్ ప్రతినిధి హసన్ ఘష్ఘవి తెలిపారు. "శత్రువు సంతకం చేసిన దానికి కట్టుబడి ఉండేలా మనం ఒత్తిడి తీసుకురావాలి" అని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా, చర్చల ప్రకటన వచ్చినప్పటికీ, ఉద్రిక్తతలు ఇంకా చల్లారలేదు. ఆదివారం ఒమన్ తీరంలో ఒక ట్యాంకర్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించినట్లు యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ నివేదించింది. సిబ్బంది, నౌక సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది.

# ప్లాస్టిక్ కరెన్సీ వచ్చాక పేపర్ నోట్లు బ్యాన్..!

ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై కేంద్రం నుంచి మరో అప్డేట్ వచ్చింది. ఆర్బీఐ త్వరలో ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. అయితే ఇవి అందుబాటులోకి వచ్చాక పేపర్ కరెన్సీ ఏమవుతుందనే ప్రశ్నలు చాలామందిలో వస్తున్నాయి. వీటిని రద్దు చేస్తారా అనే వార్తలు వస్తున్నాయిప్లాస్టిక్ కరెన్సీ నోట్లను త్వరలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. గతకొద్ది రోజుల క్రితం ఆర్బీఐ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో పాలిమర్‌తో కూడిన ప్లాస్టిక్ నోట్లను త్వరలో ప్రవేశపెట్టేందుకు ఆర్బీఐ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఇప్పటికే పాలిమర్ షీట్ల కోసం అంతర్జాతీయ కంపెనీల నుంచి ఆర్బీఐ టెండర్లను ఆహ్వానిస్తోంది. టెండర్లు ఖరారు అయిన తర్వాత ప్లాస్టిక్ నోట్ల ప్రింటింగ్ మొదలుకానుందని తెలుస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం ఆర్బీఐ ఈ ప్రాజెక్టును చేపట్టగా.. ఏటీఎంలలో సాంకేతిక కారణాల వల్ల నిలిపివేసింది. ఇప్పుడు మరోసారి పైలట్ ప్రాజెక్టుగా ప్లాస్టిక్ నోట్లను తీసుకొచ్చే ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది ఆఖరు లేదా వచ్చే ఏడాదిలో వీటిని మనం చూడవచ్చు.వచ్చే ఏడాది నుంచి చలామణిలోకి.. అయితే వచ్చే ఏడాది ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ఆర్బీఐ చలామణిలోకి తీసుకురానుంది తెలుస్తోంది. ఈ క్రమంలో ఓ వార్త ఆందోళన కల్గిస్తోంది. ప్లాస్టిక్ నోట్లు అందుబాటులోకి తీసుకొచ్చాక ప్రస్తుతం అమల్లో ఉన్న పేపర్ కరెన్సీని ఆర్బీఐ నిలిపివేస్తుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలో ఆ వార్తలపై కేంద్రం స్పష్టతిచ్చింది . ప్రస్తుతానికి పేపర్ కరెన్సీ నోట్లను నిలిపివేసే ప్రతిపాదన తమ వద్ద లేదని కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆర్థికశాఖ సహాయమంత్రి దీని గురించి ప్రకటన చేశారు. ప్లాస్టిక్ కరెన్సీ అందుబాటులోకి వచ్చాక కూడా కాగితపు కరెన్సీ కూడా చలామణిలో కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు తమ వద్ద ఉన్న పేపర్ కరెన్సీని మార్చుకోవాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఎప్పటిలాగే వాటిని ఉపయోగించకోవచ్చని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే నిర్ణయం తీసుకోబోమని పేర్కొన్నారు.పైలట్ ప్రాజెక్టుగా.. ప్రస్తుతానికి పైలట్ ప్రాజెక్ట్ కింద రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లను ఆర్బీఐ తొలుత తీసుకురానుంది. క్షేత్రస్థాయిలో ప్రయోగాలు చేపట్టిన అనంతరం మరిన్ని నోట్లను తీసుకొస్తారు. పైలట్ ప్రాజెక్ట్ కోసం పరిమితి స్థాయిలోనే మొదట్లో ఈ నోట్లను తయారుచేయనున్నారు. దేశంలోని విభిన్న వాతావరణ పరిస్థితులు, వినియోగ పరిస్థితుల్లో వాటి తీరు గురించి పరీక్షిస్తారు. ఈ లక్ష్యంతోనే తొలుత ప్రయోగాత్మకంగా రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లను ఆర్బీఐ తీసుకురానుంది. ఒకసారి ప్రయోగం విజయవంతం అయిన తర్వాత భారీ స్థాయిలో వీటిని చలామణిలోకి తీసుకురానున్నట్లు కేంద్రం పేర్కింది. అయితే జులై 17వ తేదీన ఆర్బీఐకు చెందిన నోట్ ముద్రణ ప్రైవేట్ లిమిటెడ్ ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ముద్రించేందుకు 3.4 కోట్ల పాలిమర్ షీట్ల కోసం గ్లోబల్ టెండర్ ఆహ్వానించింది. ఈ టెండర్‌లో తక్షణ అవసరం అని పేర్కొంది. పరీక్షలు విజయంతం అయిన తర్వాత వివిధ డినామినేషన్ల కోసం పెద్ద పరిమాణంలో సబ్‌స్ట్రేట్ సేకరిస్తారు.

# పాఠశాల విద్యార్థులకు సరికొత్త కానుక

తమిళనాడు ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకంలో ఒక సరికొత్త మరియు వినూత్నమైన ఆలోచనను అమలు చేయడానికి రంగాన్ని సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించడంతో పాటు పాఠశాలలకు పిల్లల హాజరు శాతాన్ని గణనీయంగా పెంచే లక్ష్యంతో వారానికి ఒక రోజు మధ్యాహ్న భోజనంలో చికెన్ బిర్యానీ వడ్డించే ప్రతిపాదనను తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. భారతదేశంలో మధ్యాహ్న భోజన పథకానికి మూలమైన తమిళనాడు రాష్ట్రం ఎప్పటికప్పుడు విద్యార్థుల సంక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. గతంలో కామరాజర్ కాలంలో ప్రారంభమైన ఈ ఉచిత భోజన పథకం కాలక్రమేణా అనేక మార్పులు చేర్పులతో విస్తరించింది. తరువాత వచ్చిన ప్రభుత్వాలు గుడ్లు మరియు ఇతర పోషకాహార పదార్థాలను చేర్చగా ఇటీవల ముఖ్యమంత్రి ప్రాథమిక పాఠశాల పిల్లల కోసం ఉదయం పూట ఉచిత టిఫిన్ పథకాన్ని కూడా ప్రారంభించారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి పిల్లలు ఎంతో ఇష్టంగా తినే చికెన్ బిర్యానీని వారానికి ఒక రోజు అందిస్తే పిల్లలు ఎంతో ఆనందంగా పాఠశాలలకు వస్తారని తద్వారా హాజరు శాతం పెరగడమే కాకుండా పిల్లల్లో పౌష్టికాహార లోపం కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బహుళ సంఖ్యలోని పేద పిల్లలకు వారానికి ఒకసారి సరిపడా మాంసకృత్తులు ఉన్న రుచికరమైన భోజనం లభించడం వల్ల వారి శారీరక మరియు మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ నిర్ణయం గనుక అమలులోకి వస్తే ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థులలో మరియు తల్లిదండ్రులలో ఒక సరికొత్త దృక్పథం ఏర్పడుతుంది. అంతేకాకుండా బడి మానేసే పిల్లల సంఖ్యను తగ్గించడంలో ఇది ఒక ప్రధానమైన మైలురాయిగా మారుతుంది. విద్యార్థుల భవిష్యత్తు మరియు ఆరోగ్యం పట్ల ఇటువంటి అద్భుతమైన సంక్షేమ పథకాలు రూపొందించడం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.

## ఫీజు బకాయిలు చెల్లించకపోతే మిలిటెంట్ పోరాటం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులో జాప్యం కొనసాగితే మిలిటెంట్ పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి ప్రశ్నిస్తే తాను ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని, కాబట్టి ఏపీలోనే పోరాటం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం బాధాకరమని ఆర్.కృష్ణయ్య విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొంత బకాయి ఉన్నప్పటికీ అక్కడ అమలవుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం మెరుగ్గా ఉందని అన్నారు. విద్యార్థుల పూర్తి ఫీజును అక్కడ ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. తెలంగాణలో మాత్రం ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.35 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.15 వేలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో విద్యార్థుల పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించే విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయిల విడుదలతో పాటు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి

నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రోబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

---

# "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా?"

తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని విమర్శించారు. ఉద్యోగాలు రాక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. కనీసం 10 వేల పోస్టులు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరుద్యోగులు అడిగితే సీఎం రేవంత్ రెడ్డి "ఎండ్రిన్ తాగి చావండి" అన్నట్లుగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను 'క్రిమినల్ వేస్ట్' అని సీఎం రేవంత్ సంబోధించడం బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపిస్తూ "అసలైన క్రిమినల్ వేస్ట్ ఆయనే" అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో రాజ్యాంగ ప్రతితో తిరిగే రాహుల్ గాంధీకి తెలంగాణ నిరుద్యోగుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్హతపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఆయన అసలు ఏం చదివారో కూడా అనుమానమేనని అన్నారు. ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్‌ను నింపగలరా? కనీసం ఒక్క ఉద్యోగ ఇంటర్వ్యూకైనా హాజరయ్యారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల కష్టాలు రేవంత్‌కు ఏమాత్రం తెలియవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా, కేంద్ర నిధుల కొరత ఉన్నా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తుందో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

---

## పద్మశాలి నేతన్నల వైభవ శతకం

ా పద్మశాలి వేలు కదిలితే వస్త్రానికి రూపం వస్తుంది. తరతరాల సంస్కృతికి రూపునిస్తూ, నాగరిక ప్రపంచానికి దుస్తులు నేర్పి, దారాల నడుమ తపస్సు చేసే చేనేత బ్రహ్మలు మన పద్మశాలీలు. మగ్గం చప్పుడులో సంగీతాన్ని వినే సృజనాత్మక మూర్తులు, దారాల అల్లికలో కలలను నేసే కళాకారులు మన నేతన్నలు. శ్రమనే నమ్ముకుని, చెమటనే రంగుగా మార్చి, దారపు పోగులతో సమాజానికి శోభను ఇచ్చే పద్మశాలి సోదరుల నైపుణ్యానికి సరిసాటి ఈ ప్రపంచంలోనే లేదు. ఆనాడు సిరిసిల్ల సృష్టికర్తలు అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసి ప్రపంచాన్ని మూగబోయేలా చేస్తే... ఈనాడు సిరిసిల్ల పద్మశాలి తేజం వెల్ది హరిప్రసాద్ గారు కేవలం 170 నిమిషాల్లో మరమగ్గానికి సైతం సరిసమానమైన వేగంతో, అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసి అద్భుతాన్ని ఆవిష్కరించారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ పద్మశాలి ప్రతిభను చాటి చెప్పారు. పవర్ లూమ్ వేగానికి, హ్యాండ్ లూమ్ నైపుణ్యానికి నడుమ గెలిచింది యంత్రం కాదు... మన వెల్ది హరిప్రసాద్ గారి అసాధారణ అంకితభావం. ఈ అపూర్వ ఘనత సాధించి సిరిసిల్ల కే గర్వకారణంగా నిలిచిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌ను సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దూడం శంకర్, మండల సత్యం, గుండ్లపల్లి పూర్ణ, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొని హరిప్రసాద్‌ను శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం 170 నిమిషాల వ్యవధిలోనే అగ్గిపెట్టెలో పట్టే చీరను అత్యంత వేగంతో తయారు చేయడం పద్మశాలి సమాజానికే కాకుండా మొత్తం చేనేత రంగానికే గర్వకారణమని నాయకులు కొనియాడారు. వేలి చివరలతో విశ్వాన్ని జయించే కళా నైపుణ్యం మీది హరిప్రసాద్ గారూ, అగ్గిపెట్టెలో చీరను అమర్చే అద్భుత సృజన మీది, కష్టాన్నే నమ్ముకుని కళకు ఊపిరి పోసే త్యాగం మీది. మీ చేతి మగ్గంపై పుట్టిన ప్రతి పోగులో ఒక చరిత్ర ఉంది, మీరు నేసిన ప్రతి వస్త్రంలో ఒక సంస్కృతి ఉంది. సాంకేతికత ఎంత పెరిగినా, యంత్రాలు ఎన్ని వచ్చినా పద్మశాలి చేతి ముద్ర పడితేనే వస్త్రానికి నిండుతనం వస్తుంది. మీ శ్రమకు సలాం,

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం

ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఫెర్రీలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 41 మంది గల్లంతయ్యారు. మదురా దీవి సమీపంలో ఆదివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో పడవలో మొత్తం 271 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు సమాచారం. 'కెఎంపీ ముతియారా సెంటోసా-2' అనే ప్యాసింజర్ ఫెర్రీ ఆదివారం ఉదయం సురబాయలోని తంజుంగ్ పెరాక్ పోర్ట్ నుంచి దక్షిణ సులవేసిలోని మకస్సర్‌కు బయలుదేరింది. మార్గమధ్యలో మదురా దీవి సమీపానికి చేరుకోగానే పడవలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే సురబాయ సెర్చ్, రెస్క్యూ కార్యాలయ అధికారులు, సమీపంలోని ఇతర నౌకల్లోని సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం నుంచి ఇప్పటివరకు 225 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడి ఒడ్డుకు చేర్చాయి. ఐదు మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన మిగతా 41 మంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం: కిషన్‌రెడ్డి

PKOC-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. PKOC-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ారాఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు.

**25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుంది..**

తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఇవాళ (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు PKOC-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):**

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి పలు ఫిర్యాదులు వినతులను స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోరుకు జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు ఆయా శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను






ఎప్పటికప్పుడు పెండింగ్ లో ఉంచకుండ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 60 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి.ఎస్ లత, బి. రాజగౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు చర్మకారుల ఆందోళన

**-నాలుగు ప్రధాన డిమాండ్ల సాధనకు ధర్నా**

**కొత్తగూడెం, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):**

జిల్లాలో చర్మకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 5న కొత్తగూడెం కలెక్టరేట్ ముందు శాంతియుత ధర్నా నిర్వహించనున్నట్లు చర్మకారుల ప్రతినిధులు ప్రకటించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు అనుమతి కోరుతూ వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. జిల్లాలో సుమారు 500 చర్మకారుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 1983లో నిర్మించిన చర్మకారుల కాంప్లెక్స్ ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని, దానిని




పునరుద్ధరించి చర్మకారులకు అప్పగించాలని కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా చర్మకారుల అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు చేయాలని, ప్రతి అర్హ కుటుంబానికి రూ.4,000 ఆర్థిక భృతి అందించాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు ప్రధాన




డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 5న కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు చర్మకారుల నాయకులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలని వారు కోరారు.

# నిజాంపేట్ వాటర్‌బోర్డులో అవకతవకలు సరిచేయాలి

**-సీపీఐ నేతల ఫిర్యాదు, తాగునీటి సమస్యలపై అధికారులకు వినతి**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 3:**

నిజాంపేట్ వాటర్‌బోర్డు పరిధిలో జరుగుతున్న అవకతవకలను వెంటనే సరిచేసి, కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో వాటర్‌బోర్డు జనరల్ మేనేజర్ పరమీలకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ, నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వికార్ సెక్షన్‌లో ఉన్న ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ గృహకల్ప, డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ నగర్, సాయి నగర్, రాజీవ్




గాంధీ నగర్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. పాత మోటార్లు సరిగా పనిచేయకపోవడం, ఇందిరమ్మ కాలనీలోని సబ్ వాల్వులు శిథిలావస్థకు చేరుకోవడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. రాజీవ్ గృహకల్ప నుంచి విజయ్ టింబర్ విల్లాస్ వరకు 200 మిల్లీమీటర్ల ప్రధాన పైప్‌లైన్‌కు అదనపు కనెక్షన్లు ఇవ్వడం వల్ల కొంతమందికి నాలుగు నుంచి



ఐదు గంటల పాటు నీరు అందుతుండగా, మిగిలిన వినియోగదారులకు గంట లేదా అరగంట మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని ఆరోపించారు. సర్వే నంబర్--90లో నిర్మించిన భవనాలకు నిబంధనలకు విరుద్ధంగా ఒక అంగుళం నీటి కనెక్షన్లు మంజూరు చేశారని, వాటిపై విచారణ జరిపి అక్రమ కనెక్షన్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

**-జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతల వినతి**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 3:**

పాయాలు కల్పించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. పండుగ వేళ వేలాదిమంది భక్తులు దేవాలయాలను సందర్శించే నేపథ్యంలో




అధికారులు ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. దేవాలయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం, చెత్త పేరుకుపోకుండా అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించడం, భక్తులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడం, వీధి దీపాలను సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీలను పూర్తిగా శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. పండుగ సందర్భంగా భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆటో బలరాం, రామచంద్ర రెడ్డి, రామ్మోహన్, వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో రూ.70 లక్షల యూజీడీ పనులకు శ్రీకారం

**-సీఎంసీ నిధులతో మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 3:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ గ్రామం, 296వ డివిజన్‌లో రూ.70 లక్షల సీఎంసీ నిధులతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, దుండిగల్ గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవతో సీఎంసీ నిధుల నుంచి రూ.70 లక్షలు మంజూరు చేయించామని చెప్పారు. ఈ నిధులతో చేపట్టనున్న యూజీడీ పనులు పూర్తయితే పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కుల మల్లేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్, కావలి శశికుమార్, ఆకుల మధు, చిన్న ముత్యం రెడ్డి, బిక్షపతి రెడ్డి, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1 నుండి 7వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**జగిత్యాల, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):**

్యల రూరల్ మండల్ గుల్లపేట గ్రామ పంచాయతీలో సోమవారం రోజున తల్లీపాల వారోత్సవాల్లో బాగంగా తల్లి పాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించడంతో మూర్రిపాలు ఎంతో శ్రేష్ఠమైందని తల్లిపాలు శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందించి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని ఇన్ఫెక్షన్లు వ్యాధుల రక్షిస్తాయని అన్నారు. శిశువు మెదడు ఎదుగుదల శారీరక మానసిక వికాసానికి తోడ్పడతాయని తల్లి శిశువు మధ్య ప్రేమానుబందం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడిగేల శంకర్ రెడ్డి ఉప సర్పంచ్ సాగర్ సూపర్వైజార్ పవిత్ర పంచాయతీ కార్యదర్శి నహిమోద్దిన్ సునీత ఆశాలు రాధ రాజమణి అంగన్వాడీ టీచర్లు స్వప్న జమున ప్రేమలత తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం



**శంకరపట్నం ఆగష్టు 3 తెలంగాణ ప్రతీక :**

శంకరపట్నం మండలం గూడాటిపల్లి గ్రామంలో రైతులకు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తక్కువ వర్షపాతం దృష్ట్యా పెసర, మినుము, కంది, వేరుశనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని ఏఈఓ కీర్తన సూచించారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నప్పుడే వరి సాగు చేపట్టాలని, ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పూర్మ అనుష భాస్కర్, ఉప సర్పంచ్ సుభాష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# సమరసత సమాజ నిర్మాణమే బిజెపి లక్ష్యం

**-ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్**



**జగిత్యాల, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):**

సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650 వ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 'సామాజిక సమరసత సంకల్ప్ అభియాన్' కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తూ జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ సమానత్వం సామాజిక న్యాయానికి ప్రతీక అని అశోక్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమైన పవిత్ర కలశ యాత్ర రాష్ట్రంలోని ప్రతి జిల్లా మండలం గ్రామానికి చేరుకుని సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తుందని తెలిపారు. సామాజిక సమరసత సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జగిత్యాల జిల్లాలో అవగాహన కార్యక్రమాలు సమరసత ప్రతిజ్ఞ సేవా కార్యక్రమాలు ఉంటాయని యువత మహిళలు ఎస్సీలు అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కుల మత వివక్షలకు తావులేని సమరస సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ ఎస్సీ మోర్చా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ నలువల తిరుపతి మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత పుప్పాల శ్రీనివాస్ జుంబర్తి దివాకర్ పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు మద్రిపెల్లి సత్యం జున్ను రాజేందర్ తడగొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకల్లో బండి రమేష్ దంపతులు

**తెలంగాణ పత్రిక, కూకట్ పల్లి, ఆగస్టు 3:**



గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కుటుంబ సమేతంగా హైదరాబాద్ ఫిలింనగర్‌లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా బండి రమేష్ తన సతీమణి, కుటుంబ సభ్యులతో కలిసి ఫిలింనగర్‌లోని దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పర్వదినమని అన్నారు. గురువుల ఆశీస్సులు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సనాతన విలువలు, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే ఇటువంటి పర్వదినాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎల్లమ్మబండలో తాజ్ హోటల్ ప్రారంభం



**తెలంగాణ పత్రిక, కూకట్ పల్లి, ఆగస్టు 3:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్‌విల్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తాజ్ హోటల్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై సోమవారం ప్రారంభించారు. ఎల్లమ్మబండ గుడ్‌విల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన తాజ్ హోటల్‌ను ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హోటల్ నిర్వాహకులను అభినందించి, వ్యాపారంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్, రంగారెడ్డి జిల్లా డీసీసీ కార్యదర్శి శిరీష సత్తూర్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రమాదేవి, నాయకులు పోశెట్టి గౌడ్, జి. రవి, సంగమేశ్, ప్రభాకర్, నవాజ్, రెహ్మాన్, కైసర్, ఖాజా, ఇంతియాజ్, నాగరాజు, ఖలీమ్, మహేష్, నాగేష్ గౌడ్, తహేర్, అబ్దుల్, బాబ్జీ, ప్రవీణ్, మోహన్, నాగేశ్వరరావు, రాజ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



**మునగాల, ఆగష్టు 3, తెలంగాణ పత్రిక**

మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో రైతుల వ్యవసాయ మోటర్లు స్టార్టర్లు ట్రాన్స్ఫార్మర్లు ట్రాక్టర్లను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం మండల కమిటీ సభ్యులు మొగిలిచర్ల సీతారాములు అధికారులను కోరారు. గ్రామంలో వ్యవసాయ రైతులను ఇబ్బంది పెట్టాలని దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులు కావాలని వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేసినట్లు వారు ఆరోపించారు. గతంలో ఇలాగే రైతులను ఇబ్బందుల పాలు చేశారని ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కారం చూసుకోవాలి తప్ప ఇలా చేయటం తగదని వారు అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి విజయలక్ష్మి, వార్డు మెంబర్లు పావని, రైతులు సైదిరెడ్డి, వెంకన్న, పురుషోత్తం, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

**తానూర్:03ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

మండలంలోని ఝరి(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ(శ్రీూా) సహకారంతో డ్రీమ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రీమ్స్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కాసా దత్తు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నేటి సమాజానికి శాపం వంటిదని దాన్ని నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని తెలియజేశారు. పిల్లలను పాఠశాలలో చేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని






కోరారు.14 సంవత్సరాలు లోపు పిల్లలను పనుల్లో పెట్టుకోకూడదు,అని ప్రజలకు అవగాహన కల్పించారు.బాల కార్మికులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారి పునరావాసానికి సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) అధ్యక్షుడిగా నల్ల భాస్కర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నిక

**జగిత్యాల, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక): కొడిమ్యాల నివాసీ**

చల్ల కృష్ణ సింగపూర్ నుండి మాట్లాడుతూ తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) టీ.సి.ఎస్.ఎస్ 13వ వార్షిక సర్వసభ్య సమావేశం ఆగస్టు 2న స్థానిక కుర్తాళం బోర్డర్ లిటిల్ ఇండియాలో నిర్వహించిన సమావేశంలో సుమారు 65 -70 మంది సభ్యులు పాల్గొన్నారు. మాజీ అధ్యక్షుడు రమేష్ బాబు తన పదవీ కాలంలో సొసైటీని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన సేవలను ఏవి రూపంలో ప్రదర్శించిన సభ్యులందరిని సన్మానించారు. గత 12



సంవత్సరాలుగా రమేష్ బాబు అందించిన సేవలను పూర్వ అధ్యక్షుడు బండ మాధవ రెడ్డి నీలం మహేందర్ ను కొనియాడారు. గత 13 సంవత్సరాలుగా సొసైటీలో భాగమై రెండు సార్లు అధ్యక్షుడిగా సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము కోశాధికారి శశిధర్ రెడ్డి ఎర్రమరెడ్డి ఉపాధ్యక్షుడు బసిక ప్రశాంత్ రెడ్డి జూలూరి సంతోష్ కుమార్ మిర్యాల సునీత రెడ్డి సంతోష్ వర్మ మాదారపు విక్రమ్ కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు ప్రాంతీయ కార్యదర్శులు నంగునూరి వెంకట రమణ నడికట్ల భాస్కర్ మహేష్ చెట్టిపెల్లి కల్వ లక్ష్మణ్ రాజు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వస్తే.. కార్యాలయానికి తాళం!

**-అన్నదాతలకు నిరీక్షణ.. వ్యవసాయ శాఖకు నిర్లక్ష్యం!**
**-గంటల తరబడి ఎదురుచూసిన అన్నదాతలు**
**-సమయపాలన పాటించాలని అధికారులకు విజ్ఞప్తి**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం రైతుల ఆగ్రహానికి కారణమైంది. సోమవారం ఉదయం కార్యాలయ సమయం ప్రారంభమైనప్పటికీ వ్యవసాయ శాఖ కార్యాలయం తలుపులు తెరవకపోవడంతో, వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతులు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సాగు సీజన్ జోరుగా కొనసాగుతున్న నేపథ్యంలో యూరియా బుకింగ్, ఎరువుల వివరాలు, పంటల నమోదు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవల కోసం పలువురు రైతులు ఉదయం 10 గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు. అయితే ఉదయం 11:20 గంటలు దాటినా అధికారులు కార్యాలయానికి రాకపోవడంతో పాటు కార్యాలయానికి తాళం వేసి ఉండటం చూసి రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభు, సత్యనారాయణ,





చంద్రయ్య మాట్లాడుతూ, సాగు సీజన్‌లో రైతులకు అత్యంత కీలకమైన సమయంలో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గంటల తరబడి కార్యాలయం ఎదుట వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం యూరియా బుకింగ్ అత్యవసరంగా జరుగుతున్న సమయంలో చాలా మంది రైతులకు ఆన్‌లైన్ బుకింగ్ విధానం, టోకెన్ల నమోదు, ఎరువుల లభ్యత వంటి అంశాలపై అధికారుల మార్గదర్శకత్వం అవసరమవుతోందని తెలిపారు. కానీ కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రైతులు సమయానికి కార్యాలయానికి వచ్చి వేచి ఉండాల్సి వస్తుండగా, అధికారులు మాత్రం విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించడం సరికాదని రైతులు మండిపడ్డారు. సాగు కాలంలో ఒక్కరోజు ఆలస్యం జరిగినా రైతుకు భారీ నష్టం జరిగే అవకాశం ఉంటుందని, అలాంటి సమయంలో వ్యవసాయ శాఖ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు కోరారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రతిరోజూ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని, యూరియా బుకింగ్ ప్రక్రియపై రైతులకు స్పష్టమైన సూచనలు, సలహాలు అందించాలని, ఎరువుల సరఫరా, పంటల నమోదు, ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి సాగు సీజన్‌లో వారికి పూర్తి స్థాయిలో సహకారం అందించాలని వారు కోరారు.

# నంగునూరు, చిన్నకోడూరులకు మినీ క్రీడా స్టేడియం కావాలి

**-మంత్రి వాకిటి శ్రీహరిని కోరిన ఏఎంసీ చైర్మన్లు**
**-మండల యువత క్రీడా భవిష్యత్తుకు బాటలు వేయాలని విజ్ఞప్తి**
**-తక్షణ చర్యలకు పీఎస్‌ను ఆదేశించిన మంత్రి**
**-సానుకూల స్పందనపై క్రీడాకారుల్లో ఆశలు**

**నంగునూరు, ఆగస్టు 3(తెలంగాణ పత్రిక):**

గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు సరైన వేదిక కల్పించేందుకు నంగునూరు, చిన్నకోడూరు మండలాలకు మినీ క్రీడా స్టేడియాలకు స్థలాలు సేకరించి వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణం చేయాలని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మీసం మహేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడలు యువజన సేవల శాఖల మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ నంగునూరు, చిన్నకోడూరు మండలాల్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో రాణిస్తున్న యువతీ యువకులు, వందల మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రామాణిక క్రీడా మైదానం, పరుగు ట్రాక్, శిక్షణా సదుపాయాలు, వ్యాయామ పరికరాలు లేకపోవడం వల్ల ప్రతిభ ఉన్నప్పటికీ చాలామంది క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని వివరించారు.

**క్రీడా మైదానం లేక మరుగున పడిన ప్రతిభ**

ప్రస్తుతం గ్రామాల్లోని ఖాళీ స్థలాలు, పాఠశాల మైదానాలే క్రీడాకారులకు ఆశ్రయంగా మారాయి. వర్షాకాలంలో సాధన నిలిచి పోగా, వేసవిలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అనేక మంది యువకులు క్రీడలను



మధ్యలోనే వదిలేయాల్సి వస్తోందని యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు.

**మినీ స్టేడియం ఎందుకు అవసరం?**

మినీ స్టేడియం ఏర్పాటుతో మండలంలోని యువత ప్రతిరోజూ క్రమబద్ధమైన శిక్షణ అందే అవకాశం ఉంటుంది. పాఠశాలలు, కళాశాలల క్రీడా పోటీలు, మండల--జిల్లా స్థాయి టోర్నమెంట్లు నిర్వహించడానికి అనువైన వేదిక ఏర్పడుతుంది. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఇది కీలక మౌలిక వసతిగా నిలుస్తుంది.

**క్రీడలు అంటే ఆరోగ్యం -- క్రమశిక్షణ -- ఉపాధి**

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. ప్రస్తుతం క్రీడా కోటా ద్వారా ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు, రక్షణ దళాలు, పోలీసు శాఖ వంటి రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ యువతకు మినీ స్టేడియం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

**మంత్రి సానుకూల స్పందన**

ఏఎంసీ చైర్మన్లు సమర్పించిన వినతి పత్రాన్ని మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించి సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనలపై తక్షణ చర్యలు తీసుకోవాలని తన వ్యక్తిగత కార్యదర్శి(పీఎస్)ను




ఆదేశించారని దేవులపల్లి యాదగిరి చెప్పారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన పరిశీలించాలని సూచించినట్లు తెలియజేశారు.

**ప్రజల ఆకాంక్ష ఒక్కటే... నంగునూరుకు మినీ స్టేడియం**

నంగునూరు మండల యువత ఎన్నో సంవత్సరాలుగా క్రీడా మైదానం కోసం ఎదురు చూస్తోంది. మినీ స్టేడియం మంజూరైతే మండలంతో పాటు పరిసర ప్రాంతాల క్రీడాకారులకు కూడా ఇది కేంద్రంగా మారుతుంది. గ్రామీణ ప్రతిభ వెలుగులోకి రావడంతో పాటు క్రీడా సంస్కృతి మరింత బలోపేతం అవుతుంది. "నంగునూరుకు మినీ స్టేడియం అనేది కేవలం ఒక నిర్మాణం కాదు... గ్రామీణ యువత కలలకు పునాది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తుందనే విశ్వాసం ఉంది" అని ఏఎంసీ చైర్మన్లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ తెలిపారు.

# మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలి

**-అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్టు 03:

మత్తు పదార్థాల వల్ల సమాజంలో అనేక దుష్పరిణామాలు చోటుచేసుకుంటున్నందున వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, మత్తు పదార్థాలపై యువతకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ డ్రగ్స్‌పై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్‌లో సహజసిద్ధమైన మత్తు పదార్థాలు, సింథటిక్ డ్రగ్స్ అనే రెండు రకాల మత్తు పదార్థాలు అక్రమంగా అందుబాటులో ఉన్నాయని, వాటి తయారీ, రవాణా, విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన లేకపోయినా ఎవరైనా రైతులు గంజాయి సాగు చేస్తే రైతుబంధు సాయం నిలిపివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువత, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు అత్యుత్సాహం ప్రదర్శించాలనే ఉద్దేశంతో మత్తు పదార్థాలను సేవిస్తూ తమ బంగారు భవిష్యత్తును



చీకటిమయం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈగల్ ప్రత్యేక బృందాల ద్వారా గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తుల ప్రవర్తన భిన్నంగా ఉంటుందని, అలాంటి పరిస్థితులను ఉపాధ్యాయులు, అధికారులు గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. యువత తాత్కాలికంగా శరీర ఆకృతిని పెంపొందించుకోవడం కోసం స్టెరాయిడ్స్‌కు అలవాటు పడటం వారి జీవితంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా మత్తు పదార్థాలకు బానిసైన వారికి చికిత్స అందించి వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. తెలిసి తెలియక గంజాయి సేవించే వ్యక్తులతో కలిసి తిరిగినా, రవాణా చేసే సమయంలో వారితో ఉన్న చట్టపరమైన చర్యలు



తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన లేక చాలామంది సహాయం చేస్తున్నారని, సహకరించిన వారిపై కూడా సమాన శిక్షలు అమలవుతాయని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా 8712671111 కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, విద్యార్థులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, నార్కోటిక్ డీఎస్పీ రమేష్,ఎస్ డి టీ ప్రతాప్, జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనార్టీ వసతి గృహాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సిఐటియు డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 3

ఈ నెల 10న 'జైలు భరో'ను విజయవంతం చేయాలని మురహరి రఘు పిలుపు దమ్మపేట: హమాలీ కార్మికుల సంక్షేమానికి తక్షణమే ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 50 ఏళ్లు దాటిన ప్రతి హమాలీకి పెన్షన్ సౌకర్యం కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. సోమవారం నాడు దమ్మపేటలోని బజార్ ముఠా హమాలీల అడ్డా వద్ద ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మురహరి రఘు మాట్లాడుతూ పలు కీలక అంశాలను లేవనెత్తారు: సమస్యల విస్మరణ: నిత్యావసర సరుకులు, ఎరువుల ఎగుమతులు మరియు



దిగుమతులలో రాత్రింబవళ్ళు కష్టపడుతూ కీలకపాత్ర పోషిస్తున్న హమాలీల సమస్యలను పాలకుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ రేట్లు పెరగలేదు: పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విపరీతంగా పెరిగిన విద్యా, వైద్య ఖర్చులతో హమాలీల జీవితాలు భారంగా మారాయని... ఎంత కష్టపడినా వారికి తగిన కూలీ రేట్లు పెరగడం లేదని విమర్శించారు. జైలు భరోకి పిలుపు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 10న చేపట్టబోయే 'జైలు భరో' కార్యక్రమాన్ని కార్మికులందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ రంగానికి చెందిన ప్రముఖ నాయకులు కోర్రాజులు, రాఘవయ్య, లక్ష్మీనారాయణ, రాములతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ & గైడ్స్ యూనిట్ లీడర్స్" కు శిక్షణా శిభిరం ను ప్రారంభించిన









**-జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ కే.అజయ్ కుమార్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 3

సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనగా ఈనెల 03.08.2026 వ తారీఖు నుండి 04.08.2026 వ తేదీ వరకు సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ లోని "స్కౌట్స్ �a గైడ్స్ యూనిట్ లీడర్స్ " కు రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా శిభిరంను సోమవారం రోజున సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ a సిఎస్ఆర్ a సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.అజయ్ కుమార్ హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు స్కౌట్స్ విధ్యార్థులకు దేశ భక్తి , నాయకత్వ లక్షణాలు విపత్తుల సమయం లో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని, అందుకే యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ శిక్షణా శిభిరం లో నేర్చుకున్న అంశాలను యూనిట్ లీడర్స్ వారి యొక్క పాటశాలలలో కళాశాలలో విధ్యార్థులకు అవగాహన కల్పించి రాష్ట్రపతి గవర్నర్ అవార్డులు సాదించేందుకు కు గాను అందరూ కృషి చేయాలని ప్రస్తుత సమాజం లో మారుతున్న పరిణామాలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది అని, సింగరేణి అన్ని ఏరియాలలోని సింగరేణి పాటశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ a సిఎస్ఆర్ aసింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.అజయ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ a సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ బి.శివ కేశవ రావు, సీనియర్ పిఓ a సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ మండల శ్రీనివాస్, డివై.పిఎం కే.సునీల్ కుమార్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్ సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సింగరేణి ఎయిడెడ్ కొత్తగూడెం,ఇల్లందు, బెల్లంపల్లి, గోలేటి, మందమర్రి, మణుగూరు, శ్రీరాంపుర్, భూపాలపల్లి, గోదావరిఖని పాఠశాలల నుండి, స్కౌట్ మాస్టర్స్, రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్స్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు కే.భాస్కర్, వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య, ఎం.కొమరయ్య, మెంగని అశోక్, కే.వి.ప్రసాద్, రామస్వామి పాల్గొనడం జరిగింది.

# మాసాయిపేటలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం.. విద్యార్థినులకు రక్షణ కవచం

**-గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యంపై అవగాహన**



వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక):

మాసాయిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో అర్హులైన విద్యార్థినులకు హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థినులకు హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నిర్ణీత వయస్సులో ఈ టీకా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. అర్హులైన బాలికలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తప్పనిసరిగా హెచ్పీవీ టీకా తీసుకోవాలని సూచించారు. టీకా కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని విద్యార్థినులకు అవసరమైన సూచనలు అందించారు.

# బోనాల ఏర్పాట్లు పూర్తి చేయాలి: డిప్యూటీ కమిషనర్‌కు వినతి



మేడ్చల్ ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక-

పూడూర్--కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఈ నెల 16న జరగను బోనాల పండుగను పురస్కరించుకుని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌కు స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. పండుగ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గ్రామంలోని ప్రధాన రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసి, బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, బీఆర్ఎస్ నాయకులు నడికొప్పు నాగరాజు, నరేష్, కూడా కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేత

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అండగా నిలవాలి**

**-భవన నిర్మాణ కార్మిక సంఘాల మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన చిన్నకోడూరుకు చెందిన తాపీ మేస్త్రి గాజుల మల్లేశం ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు చిన్నకోడూర్ మండలం మరియు గ్రామాల భవన నిర్మాణ కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన చిన్నకోడూరులో మృతుడు గాజుల మల్లేశం మేస్త్రి కుటుంబానికి సోమవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయం మండల కమిటీ ప్రతినిధులు, గ్రామాల అధ్యక్షులు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా మండలం అధ్యక్షుడు చెరుకు నారాయణ మాట్లాడుతూ కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని చెమట చుక్కతో నిండిన కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. మండల భవన నిర్మాణ కార్మికుల యూనియన్ సభ్యులు ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు లేబర్ కార్డును రెన్యువల్ చేసుకోవాలని, లేని వారు కొత్త కార్డు తీసుకొని... ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ప్రతినిధులు ఇ.రవి , డి భూమయ్య, కే రాజు, రాయమల్లు, నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రాగిరి కనకయ్య, కె ఎల్లం, జి రాజు, జి రాజయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

-ముధోల్ సీడీపీవో రాజశ్రీ



ముధోల్:03ఆగస్టు(తెలంగాణ పత్రిక)

పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామ రక్ష అని ముధోల్ సీడీపీవో రాజశ్రీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్ హాజరయ్యారు. దీంతో చిన్నారుల కు అన్నప్రసన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సీడీపీవో మాట్లాడుతూ ఈనెల 07 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిం చాలని టీచర్లకు సూచించారు. తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు వెంటనే ఇచ్చే ముర్రుపాలు ఇవ్వాలని పిల్ల ల్లో రోగనిరోధక శక్తిని పెంచి ఆరో గ్యంగా ఉంటారన్నారు.పిల్లల ఎదు గుదలకు, ఆరోగ్యానికి తల్లిపాల ఆవశ్యకతను తెలియజేస్తూ, తల్లు లకు అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు విశ్వంబర్, నజియా అఫ్రోజ్, ముజీబ్,ఏఎన్ఎం విజయ, జ్యోతి,అంగన్వాడీ టీచర్స్,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్--275లో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 3:

నిజాంపేట సర్కిల్ పరిధిలోని డివిజన్--275లో పెరుగుతున్న జనాభా, ఓటర్ల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిక్షపతి యాదవ్ ఎన్నికల అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. డివిజన్--275 పరిధిలోని బండారి లేఅవుట్ కమ్యూనిటీ హాల్, పూజిత్ ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లను కొత్త పోలింగ్ కేంద్రాలుగా గుర్తించే అవకాశాన్ని పరిశీలించాలని బిక్షపతి యాదవ్ వినతిపత్రంలో కోరారు. నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ)గా వ్యవహరిస్తున్నందున ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు పలువురు ఓటర్లు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని, ఓటర్లు తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా సమీప ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచిన్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



ముధోల్: 03ఆగస్టు(తెలంగాణ పత్రిక)

బాసర మండల మాజీ ఎంపీపీ బాబురావు పటేల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి మండలంలోని కౌట గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈయన వెంట ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ కొట్టే హన్మండ్లు, ధర్మ గౌడ్, భోజన్న, అష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్, అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావల గంగారెడ్డి, గజానంద్, ఎన్ ఎస్ యూఐ నాయకులు శశి కుమార్ తో పాటు తదితరులున్నారు.

# డీఎన్‌టీ,బీసీ--ఏ వర్గాల సమస్యలను పరిష్కరించండి

-డీఎన్‌టీ సంఘం జిల్లా అధ్యక్షుడు తుపాకుల దుర్గేశం

-జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నంగునూరు, ఆగస్టు 3(తెలంగాణ పత్రిక):



డీ-నోటిఫైడ్ ట్రైబ్స్, బీసీ--ఏ గ్రూపుకు చెందిన కులాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ డీఎన్‌టీ సంఘం సోమవారం సిద్ధిపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. సంఘం జిల్లా అధ్యక్షుడు తుపాకుల దుర్గేశం ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో డీఎన్‌టీ వర్గాలు ఎన్నో దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా వెనుకబాటుకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎన్‌టీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా డీఎన్‌టీ వర్గాల అభ్యున్నతి కోసం పలు కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో కూడా తగిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. డీఎన్‌టీ వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తగిన నిధులు కేటాయించాలని కోరారు. పేద కుటుంబాలకు గృహ నిర్మాణ పథకాలలో రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని చెప్పారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి బ్యాంకు రుణాలు, సబ్సిడీలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డీఎన్‌టీ వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ--ఏ గ్రూపులోని డీఎన్‌టీ కులాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంఘం నాయకులు హెచ్చరించారు. డీఎన్‌టీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ప్రతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు కూడా పంపినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

# పదవి విరమణ పొందిన భాస్కర్ రెడ్డి ని సన్మానించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 3:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయులు జొన్నలగడ్డ భాస్కర్ రెడ్డి పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమారు. ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన భాస్కర్ రెడ్డి ని ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా వారు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని, భాస్కర్ రెడ్డి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. సుదీర్ఘకాలం పాటు విద్యాబోధన రంగంలో నిష్కళంకమైన సేవలు అందించి, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన భాస్కర్ రెడ్డి విశ్రాంత జీవితం సుఖసంతోషాలు, ఆరోగ్య ఆనందాలతో సాగాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, విద్యార్థినులు మరియు భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని ఆయన సేవలను స్మరించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లి పాలే శిశువుకు తొలి టీకా

- తొలి ఆహారం ఐసీడీఎస్ అవగాహన కార్యక్రమం

నంగునూరు, ఆగస్టు 3(తెలంగాణ పత్రిక):



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో సోమవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశు పోషణ, వ్యక్తిగత పరిశుభ్రతపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భధారణ ప్రారంభం నుంచి బిడ్డ రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే మొదటి వెయ్యి రోజులు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకమని వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తప్పనిసరిగా ఇవ్వాలని, అవే శిశువుకు తొలి రోగనిరోధక శక్తిని అందించే అమూల్యమైన ఆహారమని తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ కాలంలో నీరు, తేనె, గ్లూకోజ్ లేదా ఇతర పానీయాలు ఇవ్వకూడదని సూచించారు. ఆరు నెలలు పూర్తైన తర్వాత పోషక విలువలతో కూడిన అనుబంధ ఆహారం ప్రారంభించి, రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలను కొనసాగించడం వల్ల చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు. అలాగే తల్లులు, చిన్నారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పిల్లల ఎదుగుదలను ప్రతి నెలా ఎత్తు, బరువు కొలిచి నమోదు చేయించడం ద్వారా పోషకాహార లోపాన్ని ముందుగానే గుర్తించి నివారించవచ్చని చెప్పారు. ఆరు నెలలు పూర్తిచేసుకున్న చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించి, సమతుల్య పోషకాహారం అందించాల్సిన అవసరాన్ని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు, ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, వార్డు సభ్యురాలు ఆకుల భారతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, బాలల సంరక్షణ అధికారి రమేష్, వైద్యుడు డాక్టర్ శివకిషోర్, హెల్త్ అసిస్టెంట్ లింగం, ఏఎన్ఎం రేణుక, అంగన్‌వాడీ ఉపాధ్యాయినులు విజయ, ఉత్తర, గ్రామ తల్లులు, గ్రామ పెద్దలు, వీఓఏ మౌనిక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి తల్లి తన బిడ్డకు తొలి రెండు సంవత్సరాల పాటు తల్లిపాలను అందించి, సమతుల్య పోషకాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అధికారులు పిలుపునిచ్చారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి జైలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 3




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత ఇద్దరికీ 5 సంత్సరం ల జైలు శిక్ష, మరియు, 25 వేయిల రూపాయల చొప్పున ఇద్దరికి జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. బూర్గంపాడు నా ఎస్. ఐ. బి. బాలకృష్ణ భారత దేశ కర్ఫ్యూ పిలుపుమేరకు తన సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా సారపాక బస్ స్టాప్ సెంటర్ రోడ్డు వద్ద 2020 మార్చ్ 22న హోండా స్కూటీపై ఇద్దరు వ్యక్తులు వచ్చుచుండగా వారిని తనిఖీ చేయగా 20 కిలోల గంజాయి దొరికగా వారు మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లా కు చెందిన బీమనపల్లి శ్రీనివాసులు, రావీరాల లక్ష్మీనారాయణలు గా గుర్తించి బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఏఎస్ఐ. కే.సోమేశ్వరరావు కేసు నమోదు చేసుకోగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్లు పి.నవీన్ టీ.సత్యనారాయణలు దర్యాప్తు అనంతరం కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఏడు గురి సాక్షులను విచారించిన అనంతరం శ్రీనివాసులు లక్ష్మీనారాయణ పై నేరము నిర్ధారించి, ఇదరికి 5 స. జైలు,చెరో 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పి.ఫణి కుమార్ నిర్వహిం చారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్ట్ లైజాన్ ఆఫీసర్ ఎస్.వీరభద్రం కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి అక్రమ్ లు సహకరించారు

# ప్రభుత్వ భూమి కబ్జా యత్నంపై కేసు నమోదు చేయాలి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 3:

పేట్‌బషీర్‌బాద్ సర్వే నంబర్ 23లోని సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమికి వేసిన ఫెన్సింగ్‌ను తొలగించి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, భూమిని ప్రభుత్వ పరిరక్షణలోకి తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ అధికారులను కోరారు. పేట్‌బషీర్‌బాద్ సర్వే నంబర్ 23లోని విలువైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమికి గత జూన్ నెలలో రెవెన్యూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని, అనంతరం కొందరు వ్యక్తులు ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డును తొలగించి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆకుల సతీష్ ఆరోపించారు. ఈ



ఘటనపై బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో ఈ ప్రభుత్వ భూమిని డీసీపీ కార్యాలయ అవసరాల కోసం కేటాయించినట్లు పేర్కొంటూ, అదే ప్రయోజనం కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఇతర ప్రజా అవసరాల కోసం కేటాయించి శాశ్వతంగా రక్షించాలని విజ్ఞప్తి చేశారు. కుత్బుల్లాపూ



ర్ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు వినియోగించకుండా అడ్డుకునేందుకు కందకాలు తవ్వినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఫెన్సింగ్ తొలగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం లేదని, ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో రక్షించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 3:(తెలంగాణ పత్రిక):-

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ ఆర్డీవో కి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఆర్డీఓ కార్యాలయానికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్న ఈ ప్రభుత్వం విద్యార్థులకు పూర్తిస్థాయి విద్య అందించకుండా విద్యార్థులను మోసం చేస్తున్నార




న్నారు. కళాశాల ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న ప్రతి సబ్జెక్టుకు బోధించడానికి ఉపాధ్యాయులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు కళాశాలలో బధిర విద్యార్థులకు ఎకనామిక్స్ ఉర్దూ మీడియం విద్యార్థులకు సివిక్స్ ఎం పి హెచ్ డబ్ల్యు పారామెడికల్ ఒకేషనల్ విద్యార్థులకు లెక్చరర్లు లేకపోవడం వల్ల విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుతుంది అన్నారు కళాశాలలో కనీసం కరెంటు సౌకర్యం గాని ఫ్యాన్లు గాని లేకపోవడం వల్ల విద్యార్థులు అరకురావస్తులతో విద్యను అభ్యసించే పరిస్థితి ఏర్పడిందన్నారు తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా కలెక్టర్ కళాశాలను సందర్శించి సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ జగన్ వీరన్న, ఝాన్సీ, ఎస్ఎఫ్ఐ నాయకులు శివమణి, సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 3:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్‌లు అందజేశారు. డి. పోచంపల్లి గ్రామానికి చెందిన బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో శంభీపూర్ కృష్ణతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు అండగా నిలిచే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాదని, విద్యార్థులు అంకితభావంతో చదువుకొని తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్‌రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కోల సాయి యాదవ్, బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు బిక్షపతి గౌడ్, ఈ. శ్రీనివాస్, దార మహేష్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పబ్లిక్ స్కూల్ తరలింపుపై భగ్గుమన్న నిరసన

-మంజూరైన పాఠశాలను తరలించొద్దు..
అధికారులకు హెచ్చరిక

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 03 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మండల పరిధిలోని కుక్కునూరు గ్రామానికి తరలించవద్దని డిమాండ్ చేస్తూ సోమవారం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు కలిసి పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెల్దుర్తి మండల కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను అధికారులు పక్క గ్రామమైన కుక్కునూరుకు తరలించే ప్రయత్నం చేయడం సరికాదని ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అమలైతే వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వెల్దుర్తికి మంజూరైన పాఠశాలను అదే ప్రాంతంలో కొనసాగించి, తరలింపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.



విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పాంబండ శేఖర్, శేఖర్ గౌడ్, మహేందర్ గౌడ్, చందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# అధికారులతో కుమ్మక్కై తప్పుడు సర్వే నంబర్లుతో ప్లాట్ల అమ్మకం

-ప్రభుత్వ అధికారులు విచారణ చేసి చెరువు భూమిని స్వాధీన పరుచుకోవాలి

మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 3:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో అధికారులతో కుమ్మక్కై తప్పుడు సర్వే నంబర్లుతో ప్లాట్లు విక్రయించారని తాళ్లగడ్డ వెంచర్ బాధితులు ఆందోళన చేశారు. వెంచర్ వద్ద విజయ్ సతీష్ రెడ్డి షేక్ హిమాముద్దీన్ సంతోష్ యాదవ్ నరేష్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ మున్సిపాలిటీ ఇరిగేషన్ అధికారులతో కుమ్మక్కై పూణాల కృష్ణ చేపూరి సత్యనారాయణ అనే వ్యక్తులు మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డ సర్వేనెంబర్ 118 లో పందిళ్ళపల్లి చెరువును దాదాపు పది ఎకరాలు కబ్జా చేశారు అని దానిని పక్కన ని ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 66గా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. వెంచర్ చేసి దాదాపు 105 ప్లాట్లు అమ్మడం జరిగిందన్నారు. చెరువు భూమికి అబ్జర్వ్ చేయడంతో వర్షాకాలంలో నీళ్లు మా ఇండ్లలోకి మా పొలాల్లోకి వచ్చి మేము తీవ్ర ఇబ్బందుల గురవుతున్నాము. ఈ విషయం తెలియని



ఎందరో అమాయకులు ఇది పట్టాభూమి అని తెలియక కొన్నారు. కాబట్టి ప్రభుత్వ అధికారులు ఇకనైనా మేల్కొని విచారణ చేసి చెరువును స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత దగ్గర అయ్యే విందాగా బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 26 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయ బద్ధంగా విచారించి బాధితులకు త్వరగా న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఎమ్మెల్యేకు మహంకాళి అమ్మవారి ఆహ్వాన పత్రిక



మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక 03/08/2026

చేగుంట పట్టణంలో డిష్ రాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తారీఖు నాడు చేగుంట శ్రీ మహంకాళి అమ్మవారి ఫలహార బండి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయాలి అని దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన చేగుంట మండల యువజన నాయకులు డిష్ రాజు మరియు చేగుంట మండల సర్పంచ్ పోరం అధ్యక్షులు రంగయ్య గారి రామకృష్ణారెడ్డి , చేగుంట మండల తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ ,మహేష్ ,రవి ,సంపత్ తదితరులు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.

# ఉద్యోగుల సంక్షేమానికి పట్టం గట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం: శాసనసభ్యులు జారే ఆదినారాయణ



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 3

గండుగులపల్లి: రాష్ట్రంలో కాంట్రాక్టు, బాహ్య వనరుల (ఔట్‌సోర్సింగ్) ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాలు అభినందనీయమని శాసనసభ్యులు జారే ఆదినారాయణ కొనియాడారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించడంతో పాటు, కోటిన్నర రూపాయల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గండుగులపల్లిలోని శాసనసభ్యుల నివాసంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ సంఘం బాహ్య వనరుల సిబ్బంది శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగులకు చేకూరిన ప్రయోజనాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఉద్యోగులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# సింగారం గ్రామంలో బాలుడి మృతిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

**-170 మందికి వైద్య పరీక్షలు నివారణ చర్యలు ముమ్మరం**

అశ్వాపల్లి ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపల్లి మండలం సింగారం గ్రామంలో 9 సంవత్సరాల బాలుడి మృతి ఘటనపై జిల్లా ఆరోగ్య శాఖ తక్షణమే స్పందించింది జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా ప్రతాప్ మలేరియా కార్యక్రమ అధికారి డా శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సింగారం గ్రామాన్ని సందర్శించింది. బాలుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులను కలిసి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించారు. సేకరించిన సమాచారంతో కూడిన సమగ్ర నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ద్వారా గౌరవ జిల్లా కలెక్టర్ మరియు ప్రజారోగ్య సంచాలకులకు అందజేశారు. గ్రామంలో ఎలాంటి





అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామమంతటా బ్లీచింగ్ పౌడర్ స్ప్రే మరియు యాంటీ లార్వల్ చర్యలు నిర్వహించారు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 170 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు అందరికీ ఆర్డిటి- రాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టులు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు జ్వరాల పర్యవేక్షణ, దోమల నివారణ చర్యలు మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప పీహెచ్‌సీని సంప్రదించాలని ఆరోగ్య శాఖ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డా. గోపీలాల్, సీహెచ్ఓ నాగభూషణం, ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు, డీపీఎంఓ పాయం శ్రీనివాసరావు, సర్పంచ్ ఉమ దంపతులు, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి మరియు అశ్వాపల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మృతి చెందిన పంచాయతీ కార్మికుడి కుటుంబానికి అండగా ప్రభుత్వం

**-తక్షణ సాయం ఆర్థిక భరోసా ప్రకటించిన అధికారులు**

అశ్వాపల్లి ఆగస్టు 3 (తెలంగాణ పత్రిక)

విధి నిర్వహణలో అకాల మరణం చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి(పీఆర్/పీఆర్ఐ)మరియు గ్రామ సర్పంచ్ చిన పాపయ్య భరోసా ఇచ్చారు నిన్న విధి నిర్వహణలో ఉండగా పంచాయతీ కార్మికుడు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ చిన పాపయ్య, మండల స్థాయి అధికారులు స్వయంగా సందర్శించి పరామర్శించి, ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయాల గురించి వివరించారు. మృతుని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం గ్రామ పంచాయతీ తరఫున ?10,000/- నగదును



సర్పంచ్ చిన పాపయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ శుభ్రత కోసం నిరంతరం శ్రమించిన కార్మికుని సేవలు మరువలేనివి. వారి కుటుంబానికి పంచాయతీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ అవసరాల నిమిత్తం ఎం ఎన్ ఎఫ్ బి ఎస్ కింద ?20,000/- ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు. రైతు బీమా వర్తింపు మృతుడి పేరు మీద భూమి పట్టా ఉన్నందున, ఆ కుటుంబానికి 'రైతు బీమా' పథకం వర్తింపజేస్తామని అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యులు తగిన పత్రాలను సమర్పిస్తే, సాధ్యమైనంత త్వరగా బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆపద సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇంటికి వచ్చి పరామర్శించి, ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం పట్ల మృతుని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్లో సమీక్ష నిర్వహించిన

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

కామారెడ్డి, ఆగస్టు3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ**

బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో ఓటర్ల వివరాలు నమోదు చేసే సమయంలో అనేక పొరపాట్లు జరిగినట్లు గుర్తించామని, వాటి కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయని ఫిర్యాదులు పెద్ద ఎత్తున అందుతున్నాయని తెలిపారు. అందువల్ల బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని,



యాదృచ్ఛికంగా ఓటర్ల వివరాలను పరిశీలించి అన్ని లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. అనంతరం తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే అన్ని స్థాయిల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించిన మీటింగ్ మినిట్స్ ను పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీకృత సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదన కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ గిరి, ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లైబ్రరీకి పోటీ పరీక్షల పుస్తకాల అందజేత

కామారెడ్డి, ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బేసిక్ వద్దగలతెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో గల యూనివర్సిటీ లైబ్రరీకి పిజి విద్యార్థులు తదుపరి ఉన్నత చదువుల కోసం,ఉద్యోగం కోసం ఆవసరమైన పరీక్షల ఉత్తీర్ణతకు ఉపయోగపడే పోటీ పరీక్షల పుస్తకాలను అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి అందజేశారు. ఈరోజు ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ చేతులమీదుగా లైబ్రరీ అధికారి శ్రీకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నెట్,సెట్ కోసం చదివే విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు అందివ్వడం గొప్ప విషయమని అన్నారు. డా.రమాదేవి విద్యార్థుల ప్రయోజనం కోసం తన సొంత జీతంలో నుంచి తీసి పుస్తకాలు కొని ఇవ్వడం చాలా అభినందించ తగ్గ విషయం అన్నారు. విద్యార్థులు ఈ పుస్తకాలను ఉపయోగించుకొని పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని కోరారు. డా.రమాదేవి మాట్లాడుతూ కొత్త సిలబస్ కు అనుగుణంగా పుస్తకాలను విద్యార్థులకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఈ పుస్తకాలు కొనాలంటే విద్యార్థులకు ఆర్థిక భారం అవుతుంది కాబట్టి వాటిని



లైబ్రరీ లో అందుబాటులో ఉంచాలని అనుకున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు వాడుకొని మరింత జ్ఞానాన్ని పెంచుకోవాలని,తద్వారా పోటీ పరీక్షల లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. పుస్తకాల ఏర్పాటులో సహకరించిన డా.సంతోష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్ డా.సునీత, డా.అంజయ్య, ఏపీఆర్ఓడా. సరిత పిట్ల,డా.ఎస్. నారాయణ, డా.నర్సయ్య, శ్రీకాంత్ గౌడ్,కిషన్,డా. వెంకట రెడ్డి,డా. అర్షీన్,డా. కనకయ్య, శ్రీనివాస్,డా. పోతన్న,డా.విజయ్,డా.మహిపాల్,డా.సునీల్ ,లైబ్రేరియన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తలమడ్ల రైల్వే అండర్ బ్రిడ్జ్ తాత్కాలికంగా మూసివేత

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**



కామారెడ్డి, ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)

కామారెడ్డి జిల్లా తల్మడ్ల యార్డు వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నెం. 569 ఏను తాత్కాలికంగా మూసివేయడానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అనుమతి మంజూరు చేశారు. ఈ మేరకు జులై 31, 2026న ఉత్తర్వులు జారీ చేశారు. ముద్ఖేడ్--మెద్చల్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా అండర్ బ్రిడ్జి విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో, రెండు నెలల పాటు ఆర్ యు బి నెం. 569 ఏను మూసివేసి, వాహనాలను ఆర్ యు బి నెం. 570ఏ ద్వారా మళ్లించాలని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనపై పోలీసు శాఖ, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, జిల్లా పంచాయతీ అధికారుల నుంచి నివేదికలు తీసుకున్నారు. ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని పోలీసు శాఖ నివేదించింది. అలాగే ఆర్ అండ్ బీ, రెవెన్యూ శాఖలు కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపాయి. అయితే, గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ అండర్‌పాస్ మార్గంలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు. రైల్వే అధికారులు మూసివేత సమయంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు, డైవర్షన్ సూచికలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ మార్గంలో ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించడం వంటి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# వైటిపిఎస్ ప్లాంట్ నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్

**-వైటిపిఎస్ ప్లాంట్ ఎదుట భూనిర్వాసితుల ధర్నా**



మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 3:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో ఉన్న యాదాద్రి థర్మల్ ప్లాంట్ వైటిపిఎస్ ఎదుట సోమవారం ప్లాంట్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. వైటిపిఎస్ పరిధిలోని తాళ్ల వీరప్పగూడెం, వీర్లపాలెం, తిమ్మాపురం, నరసాపురం, కల్లేపల్లి, గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు ప్లాంట్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్లాంట్ నిర్మాణం కోసం భూములు స్వాధీనం చేసుకున్న సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భూములు కోల్పోవడంతో జీవనోపాధి దెబ్బతిన్న తమకు ప్రభుత్వ సంబంధిత అధికారులు న్యాయం చేయాలని కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు

- ఉచిత చేపపిల్లల పంపిణీకి రూ.116 కోట్లు మంజూరుపై హర్షం
- పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశేట్టి కిష్టయ్య ముదిరాజ్

పాపన్నపేట, ఆగస్టు 03:(తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమం, వారి ఉపాధి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 2026--2027 ఆర్థిక సంవత్సరానికి ఉచిత చేపపిల్లలు, రొయ్య పిల్లల పంపిణీ కోసం రూ.116 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయమని పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశేట్టి కిష్టయ్య ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నిధుల మంజూరులో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక కృషి, చొరవ ఎంతో కీలకమైందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు మత్స్య సంపద అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి మత్స్యకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. అలాగే మత్స్యకారుల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత చేపపిల్లల పంపిణీకి భారీగా నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మత్స్యకార సహకార సంఘాలు, మత్స్యకారులు హర్షిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం తరపున ముశేట్టి కిష్టయ్య ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇంకుడు గుంతలతో సామాజిక ప్రయోజనం సర్పంచ్ పిట్టల రవికుమార్

ఓదెల ఆగస్టు 03 తెలంగాణ పత్రిక





ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇంకుడు గుంతలు నిర్మాణం చేసుకోవాలని ఇంకుడు గుంతల వల్ల సామాజిక ప్రయోజనం పొందవచ్చని అన్నారు గ్రామ కార్యదర్శి తో సహా ఇంటింటికి తిరిగి ఇంకుడు గుంతల వల్ల ప్రయోజనం ఏమిటో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇంకుడు గుంతలతో ఎంతో సామాజిక ప్రయోజనం ఉందని,.. గ్రామంలో అన్ని గృహాలకు ఇంకుడు గుంతలు ఏర్పాటు సూచించారు. భవిష్యత్తు తరాలకు త్రాగునీరు అందాలంటే ఇంకుడు గుంత లే శరణ్యం అని తెలియజేశారు. ఇంకుడు గుంతలు అత్యంత ప్రాధాన్యత ఉన్నందున వాటిని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేసుకోవాలని తీర్మానించారు. ఇంకుడు గుంతలు ఒక మీటర్ లోతు, ఒక మీటర్ పొడవు, ఒక మీటర్ వెడల్పుతో అందుబాటులో ఉన్న గులక రాళ్లు, ఇతర మెటీరియల్ ఉపయోగించి తయారు చేసుకోవాలని దీనికి ఎక్కువ ఖర్చు అవసరం లేదని అన్నారు గ్రామ కార్యదర్శి అమూల్య తో పాటు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ గడువును ఆగస్టు 10 వరకు పొడిగింపు

-ప్రతి ఓటును కాపాడుకుందాం
-పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలి
-కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి ,ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిన అవకాశాన్ని ప్రతి బి ఎల్ ఎసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన దరఖాస్తులను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదైందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. అలాగే బి ఎల్ ఏలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి, కొత్తగా అర్హత పొందిన ఓటర్ల నమోదు, వివరాల్లోని పొరపాట్ల సవరణ, తొలగింపులకు సంబంధించిన అభ్యంతరాల పరిశీలన, అవసరమైన పత్రాల ధృవీకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదని, ఒక్క అర్హ ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి నిజాంసాగర్ మండల కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఎలు, క్లస్టర్ ఇన్చార్జులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ లిమిటెడ్, వారి సహకారంతో విద్యార్థులకు దంత వైద్య శిబిరం ఏర్పాటు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 3

నవలిమిటెడ్. పాల్వంచ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ జెడ్ పి ఉన్నత పాఠశాల జగన్నాధపురం విద్యార్థులకు నవలిమిటెడ్ పాల్వంచ వారు రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత దంత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా డా. తుకారాం రాథోడ్ డి. ఎం హెచ్ ఓ భద్రాద్రి కొత్తగూడెం విచ్చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "ఓరల్ కేర్ ఐరన్ హెల్దీ చైల్డ్ " అనే కార్యక్రమంతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపటం ఇలాంటి దంత వైద్య శిబిరాన్ని నవ లిమిటెడ్ ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ కార్యాలయ ప్రతినిధి సైదులు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ నవ లిమిటెడ్ విద్యా శాఖకు ఏర్పాటు చేసిన టీచర్ ట్రయినింగ్ సెంటర్ ని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, స్టూడెంట్ బల్లలు, డిజిటల్ పరికరములు, మొబైల్ సైన్స్, ట్యూషన్లు, కంప్యూటర్ టీచర్ ల నియామకం, ఫర్నిచర్, అదనపు తరగతుల నిర్మాణం లాంటి నవ సేవలను కొనియాడారు అలాగే డి సుధాకర్ హెడ్ సి. ఎస్ ఆర్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ సి ఎస్ ఆర్ కార్యక్రమాలని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామూర్తి ఎమ్ ఇ ఓ, డి సుధాకర్ హెడ్ సి ఎస్ ఆర్, సి వి వి ఎస్ మూర్తి లైసెన్ ఆఫీసర్, యన్ ప్రసాద్ డి. జి ఎమ్ (కమర్షియల్ ), సి హెచ్. శ్రీనివాస్ మేనేజర్ సి. ఎస్ ఆర్, , సి ఎస్ ఆర్ సిబ్బంది రోహిణి ఫౌండేషన్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.




# కమలాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా వాసాలశ్రీనివాస్



కమలాపూర్ తెలంగాణా పత్రిక ప్రతినిధి (ఆగస్టు 03)

కమలాపూర్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షునిగా భీంపల్లి గ్రామానికి చెందిన వాసాల శ్రీనివాస్ ను నియమించారు.వాసాల శ్రీనివాస్ గతంలో ఎన్ ఎస్ యు ఐ లో జిల్లాస్థాయిలో వివిధ హోదాలలో పనిచేశాడు అంతేకాకుండా గ్రామపంచాయతీ ఎన్నికలలో భీంపల్లి గ్రామం నుండి అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొంది హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కు అత్యంత సన్నిహితునిగా వాసాల శ్రీనివాస్ కు పేరు. నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి సిఫారసుల మేరకు పిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కమలాపూర్ మండల పార్టీ అధ్యక్షునిగా వాసాల శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీ చేసి ఈ నియామకం ఈరోజు నుండే అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మండల అధ్యక్షునిగా సిఫారసు చేసిన ఓడితల ప్రణవ్ బాబు మరియు డిసిసి అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి గారికి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబుకు అధ్యక్షునిగా నియమించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి



కామారెడ్డి ,ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఉమ్మడి కామారెడ్డినిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాల మెరుగుదల, వైద్య సేవల విస్తరణ, అవసరమైన సిబ్బంది నియామకం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా షబ్బీర్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపాతిరెడ్డి , బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి , ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి , నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు ను కలిసిన పెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి ,ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామానికి చెందిన పలు సమస్యలపై చర్చించారు .ఈ కార్యక్రమంలో భిక్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వామి, శ్రీనివాస్, రవి, అనిల్ గణేష్, తతిదారులు పాల్గొన్నారు.

## ఏఐసీసీఅధ్యక్షులు మల్లికార్జున్ కి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే



కామారెడ్డి, ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు తన కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూఅఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ కర్గే ను ఢిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మల్లికార్జున్ ఖర్గే ని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన ఖర్గే నూతన వధూవరులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే: ఎస్పీ మహేష్ బి. గితే



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03,తెలంగాణ పత్రిక

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 38 ఫిర్యాదులను స్వీకరించారు.వినతులను పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందిస్తామని ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు.

## ఆలయ అభివృద్ధికి 50 వేల విరాళం అందజేత



కామారెడ్డి ,ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనిశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి బోడపుంటి నరేష్ 50 వేల రూపాయలు విరాళంగా అందజేసినారు అందుకుగాను ఆలయ కమిటీ తరపున శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్న్
-196 అర్జీల రాక్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03,తెలంగాణ పత్రిక

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 196 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ





అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 5 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆందోళన

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 3.

స్థానిక తహసీల్దార్ ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రజలు అవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు, భూ సమస్యలు, ఇతర ప్రజా సేవలకు



సంబంధించిన పనులు ఆలస్యమవుతున్నాయని వారు ఆరోపించారు. పలుమార్లు కార్యాలయానికి వెళ్లినా సరైన స్పందన లేకపోవడంతో ప్రజలు వెనుతిరిగి పోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించి, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రైస్మిల్లులో ఉన్న ధాన్యాన్ని తనిఖీ చేసిన అధికారులు

-సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ఆధ్వర్యంలో తనిఖీలు

కామారెడ్డి, ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం ఆరేపల్లి గ్రామ శివారులో రైస్ మిల్ పై సోమవారం సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రైస్ మిల్లులో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. మిల్లులో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. ధాన్యం నిలువలను, బియ్యం



నిల్వలను పరిశీలించారు. రికార్డుకు ఉన్న వివరాలను స్టాక్ వివరాలను పరిశీలించి సివిల్ సప్లై అధికారులకు నివేదించారు. రైస్ మిల్ యజమానుల మధ్య ఇటీవల జరిగిన గొడవ వల్లనే ఫిర్యాదులు చేసుకున్నట్లు సమాచారం. రైస్ మిల్ యజమానుల ఫిర్యాదు మేరకే సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలకు వచ్చినట్లు తెలుస్తోంది. గత 12 సంవత్సరాలుగా తాము ఏ డిఫాల్ట్ చేయలేదని రైస్ మిల్ యజమాని భూమేష్ గుప్తా తెలిపారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదు చేయడం వల్లే తనిఖీలకు వచ్చినట్లు తెలుస్తుంది అన్నారు. బిల్లులో స్టాక్ ఉన్నట్లు తెలిపారు. భాగస్వాముల మధ్య వచ్చిన విభేదాలు తో ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిసింది.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
-అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్






సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03, తెలంగాణ పత్రిక

ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా డిజిటలైజేషన్ చేపట్టాలన్నారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ( హేతుబద్ధీకరణ) ప్రక్రియలపై జిల్లాల వారిగా సమీక్షించారు.

ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉంటే, వారిని ఒకే పోలింగ్ కేంద్రం కిందకు వచ్చేలా రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటరు జాబితాలో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్ (Anomalies), మ్యాపింగ్ సమస్యలు, ఏఎస్‌డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరిచేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు.బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎన్నికల నిబంధనల ప్రకారం నిష్పాక్షికంగా పరిశీలించాలని సూచించారు.అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి వివరాలు తెలియజేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్, అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

శంకరపట్నం, ఆగస్టు 3: తెలంగాణ ప్రతీక :

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండు కావ్య 200 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికి నాలుగు చొప్పున నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కంకణాల నీరజ మాట్లాడుతూ దండు కావ్య చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. గ్రామ సర్పంచ్ పూదరి రాజు, ఉప సర్పంచ్ దండు రాజేష్ మాట్లాడుతూ సొంత గ్రామం నుంచే సేవా కార్యక్రమాలు ప్రారంభించడం ఆదర్శనీయమన్నారు. అనంతరం దండు కావ్యతో పాటు ఆమె తల్లిదండ్రులు దండు సమ్మయ్య, స్వరూపలను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి రూ.3.50 లక్షల విలువైన బంగారు గొలుసు విరాళం

వేములవాడ, ఆగస్టు, 03, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఓ భక్త కుటుంబం భక్తిశ్రద్ధలతో సుమారు రూ.3.50 లక్షల విలువైన 37 గ్రాముల రాళ్లతో కూడిన మిశ్రమ బంగారు గొలుసును విరాళంగా అందజేసింది.దేవస్థానం రికార్డుల ప్రకారం, వేములవాడ బ్రహ్మంగారి వీధికి చెందిన శ్రీ బై విద్యాసాగర్, సురేఖ దంపతులు సోమవారం (03-08-2026) స్వామివారికి ఈ రాళ్లతో కూడిన మిశ్రమ బంగారు గొలుసును కానుకగా సమర్పించారు. దేవస్థానం అధికారులు ఈ గొలుసు బరువు 37 గ్రాములు, విలువ సుమారు రూ.3,50,000గా నమోదు చేశారు.ఈ సందర్భంగా దాతలు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి కి బంగారు గొలుసును అందజేయగా,



దేవస్థానం తరపున అధికారిక రసీదును జారీ చేసి విరాళాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈఓ) నవీన్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.దేవస్థానం అధికారులు దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుగ్రహంతో వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం,



సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.భక్తులు బంగారం, వెండి, నగదు రూపంలో అందించే విరాళాలు దేవస్థానం అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ, అలాగే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగించబడుతున్నాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

-అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, ఆగస్టు 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆగస్టు 15న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. వేదిక, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపా



యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారి కి కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.జాతీయ భావనను పెంపొందించేలా విద్యార్థులతో దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని



తెలిపారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ అదనపు స్థానిక కలెక్టర్ గిరి. ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ. డి ఆర్ వో పాండు , జెడ్పి సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా

-తల్లిదండ్రులు ముందుకు రావాలి:

డీఎంఅండ్‌హెచ్ఓ డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03,తెలంగాణ పత్రిక

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణలో అత్యంత ప్రభావవంతమైన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాను తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున, అర్హులైన ప్రతి బాలికకు తప్పనిసరిగా టీకా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌ఓ) డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 14--15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ టీకా వల్ల భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు



(సీహెచ్‌సీలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) మరియు గుర్తించిన టీకా కేంద్రాల్లో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉందన్నారు. టీకా అనంతరం 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌పీవీ టీకాపై ఉన్న అపోహలను ప్రజలు నమ్మవద్దని, ఇది పూర్తిగా సురక్షితమైన టీకా అని చెప్పారు. కొంతమందిలో ఇంజెక్షన్ ఇచ్చిన చోట స్వల్ప నొప్పి లేదా తేలికపాటి జ్వరం వంటి లక్షణాలు కనిపించినా అవి తాత్కాలికమేనని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి బాలికకు హెచ్‌పీవీ టీకా అందేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ కోరారు. బాలికల భవిష్యత్తు ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,ఆగస్టు 3,తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో స్వీకరించే ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 80 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని పరిశీలించి, శాఖల వారీగా



బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03,తెలంగాణ పత్రిక

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల స్టోర్‌రూమ్‌ను పరిశీలించి బియ్యం, పప్పులు, గుడ్లు తదితర నిల్వ పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకోవడంతో పాటు సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సబ్జెక్టులోని అన్ని పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన, పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను



సాధించవచ్చన్నారు. చదువుతో పాటు విరామ సమయంలో ఆటలు ఆడి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## అగ్రిగోల్డ్ కాలనీలో బీటీ రోడ్లను ప్రారంభించిన కౌన్సిలర్... అశోక్ నాయక్



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 3:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు అగ్రిగోల్డ్ కాలనీలో ఆవార్డ్ కౌన్సిలర్ అడోత్ అశోక్ నాయక్ బిటి రోడ్డు ప్రారంభించి దగ్గరుండి అయొక్క పనులను పరిశీలించారు. అగ్రిగోల్డ్ కాలనీ ఏర్పడి 15సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు పాలించిన గత పాలకులు ఏరోజు కూడా ఈ కాలనిని పట్టించుకోలేదు అని అన్నారు. కానీ నిన్న జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో అశోక్ నాయక్ ఇచ్చినటువంటి హామీ మేరకు ఈ యొక్క బీటీ రోడ్లు వేయంచడం జరుగుతుంది అని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి తీర్చడం జరుగుతుంది అని అన్నారు. కాలని వాసులు కౌన్సిలర్ చేస్తున్నటువంటి పనుల మీద హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి వెంట వార్డు అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, పల్లె భాస్కర్, జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్





## మందుల పంటల ముప్పు ప్రకృతి వ్యవసాయమే దిక్కు అంటున్న విశ్లేషకులు..!

మనం రోజువారీగా తినే ఆహారం అమృతం లాగా ఉండాలి కానీ ఈ రోజుల్లో అది విషంగా మారిపోతోంది. ఒకప్పుడు పొలాల్లో పక్షుల కిలకిలారావాలు వినపడేవి అలాగే పశువులు హాయిగా మేత మేసేవి. మరి ఈ రోజు పరిస్థితి ఏమిటి. పంట దిగుబడి పెంచడం కోసం విపరీతంగా రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు వాడుతున్నాం. ఈ రసాయనాల ఘాటుకి గాలి నీరు నేల అన్నీ కలుషితమైపోతున్నాయి. పొలాల్లో గడ్డి తిని పశువులు పురుగులు తిని పక్షులు చనిపోతున్నాయి. పశువులు పక్షులే చనిపోతుంటే ఇక ఈ మందుల పంటలు తినే మనుషులు ఎలా బతుకుతారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఈ రోజుల్లో ప్రతి ఇంట్లో ఏదో ఒక అనారోగ్యం తీవ్రంగా వేధిస్తోంది. ఇవన్నీ ఎక్కడి నుంచి వస్తున్నాయి అంటే మనం తింటున్న విషపూరిత ఆహారం వల్లే. మన పూర్వీకులు చేసినట్లుగా మళ్లీ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది. ఆవు పేడ మరియు మూత్రంతో చేసిన సహజ ఎరువులు వాడి పంటలు పండిద్దాం. నేల తల్లి ఆరోగ్యాన్ని మన పశుపక్ష్యాదుల ప్రాణాలను మన భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. రసాయనాలు మానదాం ప్రకృతి వ్యవసాయాన్ని ఆదరిద్దాం. స్వచ్ఛమైన ఆహారాన్నే తిందాం ఆరోగ్యంగా జీవిద్దాం.

## విదేశీ ఉద్యోగ కలలకు తెలంగాణ సర్కార్ అండ..

మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. అలాగే విదేశీ ఉద్యోగానికి అవసరమైన విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అవసరమైతే విదేశీ భాషలలో ప్రత్యేక శిక్షణ కూడా అందించనున్నారు. విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్నవిదేశాల్లో ఉద్యోగం చేయాలనే కల చాలా మంది యువతకు ఉంటుంది. కానీ ప్రయాణ ఖర్చులు, వీసా ఫీజులు, భాషా శిక్షణ వంటి వ్యయాలు ఆ కలకు అడ్డంకిగా మారుతుంటాయి. అలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువతకు చేయూత ఇవ్వాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 'సీఎం విదేశీ ఉద్యోగ పథకం'ను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అర్హులైన యువతకు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు 6 వేల మంది యువతను విదేశీ ఉపాధికి పంపాలనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) సహకారంతో అమలు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. పథకం అమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, మొత్తం వ్యయంలో 50 శాతం వరకు ప్రభుత్వ సబ్సిడీ అందించే విధంగా ప్రతిపాదనలు రూపొందించారు. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారుడు స్వయంగా లేదా బ్యాంకు రుణం ద్వారా సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. ఈ సాయం ప్రధానంగా విదేశీ ప్రయాణం, వీసా ప్రక్రియ, భాషా శిక్షణ వంటి అవసరాలకు ఉపయోగపడేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. విదేశీ ఉద్యోగాల కోసం వెళ్లే దేశాలను బట్టి సబ్సిడీ మొత్తాన్ని రెండు వర్గాలుగా విభజించాలని ప్రభుత్వం భావిస్తోంది. గల్ఫ్ దేశాలు, సింగపూర్, మలేషియా, ఫిజీ, మారిషస్, ఇజ్రాయెల్ వంటి దేశాలకు వెళ్లే వారికి గరిష్టంగా రూ.50 వేల వరకు ఆర్థిక సహాయం అందించే అవకాశం ఉంది. అదే జర్మనీ, జపాన్, యునైటెడ్ కింగ్డమ్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో పాటు ఇతర యూరోపియన్ దేశాలకు వెళ్లే అభ్యర్థులకు భాషా శిక్షణ, వీసా, ప్రయాణ ఖర్చుల కోసం గరిష్టంగా రూ.1.75 లక్షల వరకు సబ్సిడీ ఇవ్వాలని ప్రతిపాదించారు. ఈ దేశాల్లో ఆరోగ్య రంగం, నిర్మాణ రంగం, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో నైపుణ్యం కలిగిన సిబ్బందికి మంచి డిమాండ్ ఉండటంతో ఈ సహాయం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. తెలంగాణకు చెందిన స్థానికులై ఉండటంతో పాటు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, ఆధార్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా వంటి పత్రాలు తప్పనిసరిగా ఉండనున్నాయి. ప్రతి కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే అవకాశం కల్పించేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అలాగే విదేశీ ఉద్యోగానికి అవసరమైన విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అవసరమైతే విదేశీ భాషలలో ప్రత్యేక శిక్షణ కూడా అందించనున్నారు. విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ పథకంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకురానున్నారు. దరఖాస్తు నుంచి ఎంపిక వరకు మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. జిల్లా స్థాయిలో అధికారులు పత్రాలను పరిశీలించిన తర్వాత క్షేత్రస్థాయి ధృవీకరణ చేపట్టి, రాష్ట్ర స్థాయి కమిటీ తుది ఆమోదం ఇవ్వనుంది. ప్రభుత్వ సబ్సిడీని ముందుగానే చెల్లించకుండా, అభ్యర్థి నిజంగా విదేశాల్లో ఉద్యోగంలో చేరినట్లు నిర్ధారణ అయిన తర్వాతే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిధుల రికవరీ చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యంతో కూడిన మానవ వనరుల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా జర్మనీ, జపాన్, ఇజ్రాయెల్ వంటి దేశాల్లో భారీగా ఉన్న ఉద్యోగ అవకాశాలను రాష్ట్ర యువతకు అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ఉద్దేశంగా పేర్కొంటున్నారు. ప్రభుత్వం అధికారికంగా పథకాన్ని ప్రకటించిన తర్వాత పూర్తి మార్గదర్శకాలు, దరఖాస్తు ప్రక్రియ, అమలు తేదీలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుంది

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,ఆగస్టు3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా ప్రజల సౌకర్యార్థం ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రజావాణి కార్యక్రమం జిల్లా కేంద్రంతో పాటు ప్రతి సోమవారం జిల్లాలోని డివిజన్, మండల స్థాయిలో సమర్పించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు, వచ్చే వారం నుంచి ప్రజావాణి ఫిర్యాదులు కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండల, డివిజన్ స్థాయిలోనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇక నుండి అన్ని మండల కేంద్రాలలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే వారం నుంచి ప్రజావాణి వినతులు, ఫిర్యాదులను మండల, డివిజన్ స్థాయిలోనే సమర్పించాలని ప్రజలను కోరారు. ప్రజలు జిల్లా కేంద్రానికి అనవసరంగా ప్రయాణించి ఇబ్బందులు పడకుండా, తమకు సమీపంలోని మండల, డివిజన్ ప్రజావాణి కార్యక్రమాల్లోనే వినతులు సమర్పించాలని సూచించారు. అక్కడ అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక పరిస్థితులు లేదా తప్పనిసరి అవసరం ఉన్న సందర్భాల్లో మాత్రమే జిల్లా కేంద్రానికి వచ్చి వినతులు సమర్పించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.

# తోర్నాలలో రాష్ట్రకూటుల నాటి ఆత్మార్పణ వీరగల్లు

**-వెయ్యేళ్ల చరిత్రకు సాక్ష్యం ఈ అరుదైన శిల్పం**

నంగునూరు,ఆగస్టు 3(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని తోర్నాల(తోరణాల) గ్రామం మరోసారి చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది. గ్రామంలోని దుర్గమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో చెట్ల మధ్య రాష్ట్ర కూట రాజుల కాలం(క్రీ.శ. 10--11వ శతాబ్దం) నాటి అరుదైన ఆత్మార్పణ వీరగల్లు శిల్పం వెలుగులోకి వచ్చింది. ఈ శిల్పాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, ఔత్సాహిక చరిత్రకారుడు నంగునూరుకు చెందిన కొలిపాక శ్రీనివాస్ సోమవారం గుర్తించారు. దాదాపు వెయ్యేళ్ల చరిత్రను మోస్తున్న ఈ శిల్పం రాష్ట్రకూటుల కళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్ర కూటుల కాలం నాటి సామాజిక,మత విశ్వాసాలకు అద్దం పడుతుందని కొలిపాక శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ వీరగల్లును రెండు అంతస్తులుగా చెక్కడం విశేషం. దిగువ భాగంలో ఒక వీరుడు తన జీవితాన్ని శివునికి అంకితం చేస్తున్న దృశ్యాన్ని అత్యంత సహజంగా మలిచారు. వీరుడి తలపై కొప్పు కట్టి, దానికి పొడవైన రుమాలు చుట్టిన తీరు ఆకట్టుకుంటుంది. తొడల వరకు ఉండే వస్త్రధారణ, నడుము నడి కట్టు, చేతులకు కడియాలు, చెవులకు పెద్ద కుండలాలు వంటి ఆభరణాలు ఉండడం విశేషం. ఈ శిల్పం అప్పటి దుస్తులు, వస్త్రధారణ, సంస్కృతికి అద్దం పడుతున్నాయి. వీరుడు కుడి చేతిలో ఎత్తి పట్టుకున్న కత్తిని భుజానికి ఆనించి, అదే కత్తితో తన తలను తానే నరుక్కుని ఆత్మార్పణం చేసుకున్న దృశ్యాన్ని శిల్పి అత్యంత నైపుణ్యంతో చెక్కాడు. ఎడమ చేతిలో ఫలం లేదా శివ లింగాన్ని పట్టుకుని ఉండటం శైవ సంప్రదాయానికి సంకేతంగా భావిస్తున్నారు. శిల్పంలోని రెండో అంతస్తులో ఇద్దరు దేవతా స్త్రీల లేదా అప్సరసల మధ్య వీరుడు స్వర్గ లోకానికి చేరినట్లు చిత్రీకరించారు. వీరమరణం పొందినవారు దేవలోకానికి చేరతారనేశైవ సంప్రదాయంలోని విశ్వాసాన్ని ఈ దృశ్యం ప్రతిబింబిస్తోందని చరిత్రకారులు విశ్లేషిస్తున్నారు. యుద్ధంలో వీరమరణం పొందిన వారితో పాటు, తమ ఆరాధ్య దైవానికి ఆత్మార్పణం చేసిన వీరులకు ఇలాంటి వీరగల్లులను ప్రతిష్ఠించే సంప్రదాయం రాష్ట్రకూటుల కాలంలో విస్తృతంగా ఉండేదని పేర్కొంటున్నారు. ఈ శిల్పం శైలిని పరిశీలిస్తే ఇది ఆత్మార్పణ వీరగల్లుగా స్పష్టంగా గుర్తించవచ్చని కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. శివుడి మీద అపారమైన భక్తితో తమ ప్రాణాలను అర్పించిన వీరుల జ్ఞాపకార్థం ఇలాంటి శిల్పాలను నెలకొల్పే ఆచారం దక్షిణ భారతదేశంలో నెలకొంది. ముఖ్యంగా రాష్ట్రకూటులు, అనంతరం కాకతీయుల కాలంలో కొనసాగిందని చరిత్రకారులు పేర్కొంటున్నారు. తోర్నాల(తోరణాల) గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే పలు చారిత్రక ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా గుర్తించిన వీరగల్లు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రాంతంలో సమగ్ర పురావస్తు సర్వే నిర్వహిస్తే మరిన్ని శాసనాలు, శిల్పాలు, ఆలయ అవశేషాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని చరిత్ర పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ విలువైన శిల్పం చెట్ల మధ్య నిర్లక్ష్యంగా ఉంది. దీంతో వర్షాలు, ఎండలు, ప్రకృతి ప్రభావం వల్ల దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు వెంటనే స్పందించి శిల్పాన్ని శాస్త్రీయంగా సంరక్షించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాలకు చరిత్ర తెలిసేవిధంగా సమాచార ఫలకాన్ని ఏర్పాటు చేసి, చారిత్రక వారసత్వంగా గుర్తింపు కల్పించాలని చరిత్రకారులు కోరుతున్నారు. చరిత్రను మౌనంగా మోస్తున్న రాష్ట్రకూటుల నాటి ఈ ఆత్మార్పణ వీరగల్లు, తెలంగాణ ప్రాచీన వారసత్వానికి మరో అరుదైన ఆభరణంగా నిలుస్తుందని చరిత్రకారులు పేర్కొంటున్నారు.

# కాళేశ్వరం తెలంగాణకు గుండెకాయలాంటి గొప్ప వరం

**-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03,తెలంగాణ పత్రిక



కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయలాంటి వరమని, దానిపై కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ బోయినిపల్లి మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య అన్నారు. సోమవారం బోయినిపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని, కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, మేడారం, లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్, మిడ్ మానేరు వంటి అనేక నిర్మాణాలు కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగమని గుర్తు చేశారు. రైతులకు నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇంతకాలం నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేసి మిడ్ మానేరు జలాశయం నిండేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు. మార్లపేట గ్రామంలోని వరద కాలువ ద్వారా విలాసాగర్ చెరువును గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ ప్రత్యేక చొరవతో రూ.2 కోట్ల వ్యయంతో పైప్‌లైన్ ద్వారా నింపించి రైతులకు సాగునీటి సమస్య లేకుండా చేశారని తెలిపారు. ఆ సందర్భంగా స్థానిక రైతులు కేటీఆర్‌కు అభినందనలు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కేసీఆర్‌పై అసత్య ఆరోపణలు చేస్తూ బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకెల సత్యనారాయణ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కెనపల్లి కర్ణాకర్, మల్లారెడ్డి, స్వామి, బత్తిని కమల్ గౌడ్, బోయినీ రాజు, కన్నం సాగర్, మాల్లారపు చందు, తొంటి మధు, లింగయ్య, హుస్సేన్, దూస మధు, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాలి: బీఆర్ఎస్వీ నేత కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03,తెలంగాణ పత్రిక



రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో పదేపదే చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడేలా కఠిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో నాసిరకం ఆహారం, పరిశుభ్రత లోపం, అధికారుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు కల్పించి, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించే విధంగా పటిష్టమైన వ్యవస్థను అమలు చేయాలని కోరారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని కంచర్ల రవి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, మల్యాల ప్రవీణ్, శశి, విష్ణు, వరుణ్, ఆదిత్య, ఋషి కుమార్, వివేక్, సిద్ధార్థ, రాకేష్, మహేష్, అనీష్, అబి తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143